## ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై చేరికలు

జడ్చర్లటౌన్, అక్టోబర్ 6 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలోని కొండేడులో శుక్రవారం పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి ప్రజల వద్దకు తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

### సీఎం దృష్టికి తీసుకెళ్తా

ఆశ వర్కర్ల డిమాండ్ల పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు ధర్నా శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఆశ వర్కర్లు కలిసి వినతిపత్రాన్ని అందజేసి, తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఆశ వర్కర్ల డిమాండ్లను గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆశ వర్కర్లు సమ్మెను విరమించాలని ఎమ్మెల్యే కోరారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరావు

బాలానగర్, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంతోపాటు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ఇద్దరు వైస్ ఎంపీపీ వెంకటాచారి ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో పార్టీలో చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ మారు పేరన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే బీఆర్ఎస్‌కు ఆదరణ లభిస్తోందని, వాటికి ఆకర్షితులయ్యే అన్ని పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు, నాయకులు ప్రభాకర్, ఆచారి, రమేశ్, శేఖర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- ఎక్వాయ్‌పల్లిలో డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం ప్రారంభం
- కొండేడులో రైతువేదిక భవనం..
- గొల్లపల్లిలో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో నూతన తాసీల్దార్, భూసార పరీక్షా కేంద్రం భవనాలు ప్రారంభం



ఎక్వాయ్‌పల్లిలో డబుల్‌బెడ్రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 6 : జడ్చర్ల మండలంలోని పలు గ్రామాల్లో రూ.కోట్లాది నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అలాగే పలు గ్రామాల్లో సీసీ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు గావించారు. పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. మొదటగా మండలంలోని ఎక్వాయ్‌పల్లిలో రూ.1.37కోట్లతో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల అపార్ట్‌మెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన వైకుంఠ ధామాన్ని ప్రారంభించారు. ఎక్వాయ్‌పల్లి గ్రామ శివారులోని వాగుపై బ్రిడ్జి మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం పెద్దఆదిరాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద ఆదిరాల, నేల బండతండా, చిన్న ఆదిరాల, కొల్లొన్మర్రితండా క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. అనంతరం కోడ్గల్ గ్రామంలో కలెక్టర్ రవినాయక్‌తో కలిసి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. కోడ్గల్ గ్రామ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కొండేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేదిక భవన్‌ను ప్రారంభోత్సవం చేశారు. గ్రామ యువకులకు స్పోర్ట్స్‌కిట్లను అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. గొల్లపల్లిలో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. గ్రామ యువకులకు స్పోర్ట్స్ కిట్లను, తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన దసరా పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ప్రజలు, నాయకులు సత్కరించారు.

### జడ్చర్లలో తాసీల్దార్ కార్యాలయం, భూసారపరీక్షా కేంద్రం భవనాలు ప్రారంభం

జడ్చర్లలో నూతనంగా నిర్మించిన తాసీల్దార్ కార్యాలయం, భూసార పరీక్షా కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అలాగే తాసీల్దార్ శ్రీనివాసులు, భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ ఆంజనేయులును వారి వారి సీట్లపై కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. తాసీల్దార్ శ్రీనివాసులు కార్యాలయంలో సీటుపై కూర్చొని ఫైలుపై మొదటి సంతకం చేశారు. అనంతరం మేస్త్రీ సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలాభివృద్ధి..

నవాబ్‌పేట, అక్టోబర్ 6 : బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలాభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇప్పటూర్, చెన్నారెడ్డిపల్లి, రుక్కంపల్లి, యన్మన్‌గండ్ల, నవాబ్‌పేట, లోకిరేవు, ఊరంచు తండా, కిషన్‌గూడ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## అంబేద్కర్ ఆశయాలతో సీఎం కేసీఆర్ పరిపాలన

- స్వరాష్ట్రంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 6 : అంబేద్కర్ ఆశయాలతో సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతున్నదని, స్వరాష్ట్రంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలో రూ.కోటి నిధులతో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ అంబేద్కర్ కళాభవన్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఊరేగింపుగా నూతన అంబేద్కర్ కళాభవన్‌కు చేరుకొని భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకొస్తుందని తెలిపారు. దళితుల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, రైతుబంధు సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కొంగలి జంగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు జంగయ్య, మోహన్‌రాజ్, నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్
- ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ



మిడ్జిల్ : మల్లాపూర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



రాజాపూర్ : చోక్కంపేటలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ



కోయిలకొండ : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ కృష్ణయ్య

భూత్పూర్, అక్టోబర్ 6 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ కోరారు. శుక్రవారం మండలంలోని తాటిపర్తిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కృష్ణయ్య మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఖాజా, ఎంపీటీసీ ఆంజనేయులు, కార్యదర్శి రమేశ్, నాయకులు రాజ్‌కుమార్, జగన్‌గౌడ్, నారాయణగౌడ్, మోహిన్, రమేశ్ పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, అక్టోబర్ 6 : ఆడబిడ్డలు బతుకమ్మ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం మహిళలకు ముందుగానే బతుకమ్మ సారెను అందిస్తుందని ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చోక్కంపేట, దొండ్లపల్లి, కుత్నేపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా కుచ్చర్‌కల్‌లో సర్పంచ్ సుధారాణి మహిళలకు బతుకమ్మ చీరలు అందించారు. కార్యక్రమంలో సర్పంచులు కృష్ణయ్య, సేవ్యానాయక్, శ్రీనివాస్, లక్ష్మీదేవి, సుధారాణి, నాయకులు అనంద్‌గౌడ్, కశన్న, రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 6 : మహిళలకు దసరా కానుకగా తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలు అందిస్తుందని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖబాలు అన్నారు. శుక్రవారం మండలంలోని బోయిన్‌పల్లి, మల్లాపూర్, కొత్తూర్, చిల్వేర్, వెలుగొమ్ముల, అయ్యవారిపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం రాందాసు, ఆయా గ్రామాల సర్పంచులు నారాయణరెడ్డి, రాధిక, సునీత, సంయుక్తరాణి, బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జైపాల్‌రెడ్డి, భీమ్‌రాజు, గోపాల్, జగన్‌గౌడ్, సురేశ్, రాజు, ఆంజనేయులు, శివకుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 6 : ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీపీ నాగార్జునరెడ్డి ప్రారంభించారు. మండలంలోని అడ్డాకుల, కందూరు, వర్నె, ముత్యాలంపల్లి తదితర గ్రామాల్లో స్థానిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఘన్సీరామ్, ఎంపీడీవో మంజుల, ఎంపీవో శ్రీదేవి, సింగిల్ విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, సర్పంచ్ మంజులభీమన్నయాదవ్, శ్రీకాంత్, బంగారయ్య, సువర్ణప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, కందూరు ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, నాయకులు బలస్వామి, శ్రీనివాసులు యాదవ్, శ్రీనివాసులు, మాలకృష్ణ, ఆయా గ్రామాల మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



అడ్డాకులలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ



భూత్పూర్ : తాటిపర్తిలో చీరలను పంపిణీ చేస్తున్న సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్